# అంతులేని ఆలోచన

"ఎవరికోసం ఈ అలంకారమంతా?" బాగానే వుంది, శుభ్రమైన చీర కట్టుకొని, తల దువ్వుకోవడంకూడా ఓ పెద్ద అలంకరణేనా!—అయినా ఒకరికోసమేనా ఏమిటి—మనిషి శుభ్రంగా వుండటం."

"ఎవరు చూసి సంతోషించాలనీ."

మరొకరెవరూ చూడనూ అక్కర్లేదు—సంతోషించనూ అక్కర్లేదు, నా మట్టుకు నాకు ఆనందం కలిగితే చాలు. పూర్వం సంతోషించవలసిన మనిషి వున్నప్పుడే వారింట్లో మంచి చీర కట్టుకొనే భాగ్యమైనా కలిగిందీ" అని తనలో తాను వెటకారంగా నిట్టూర్పులు విడుస్తోంది సరళ. తెల్లని నల్లంచు ఇస్త్రీ చీర కట్టుకొని నీలరంగు జాకెట్టు వేసికొని తల దువ్వుకొంటూ నిలువుటద్దంముందు నిల్చుంది. అద్దంలో ఫోటో ఒకటి కన్పించింది. ఒక్క నిముషం చకితురాలయి దానివైపే ఆసక్తితో చూసింది.

ఆహ! అప్పటికీ ఇప్పటికీ ఎంత మార్పు!

అపుడు ఆ ఫోటో నేను చూడడానికి వచ్చే వాడు తీయించుకొన్నాను. ఆ ముఖమూ, ఆ కళ్ళూ—అపుడు ఆ వయస్సులో నాకు భావ అన్నట్లుగా—నా సౌందర్యమంతా ముఖంలో, కళ్ళల్లో దాగివుండేది— ఆక్షేపించదగిన కాక పోయినా అప్పటికి కొంచెం వళ్ళు చేయడం చేత ఎంతో నిండుగా వున్నాను— ఏమిటో అప్పటి రూపే వేరు. అప్పుడు చూసినవాళ్ళు ఇప్పుడు చూస్తే నన్ను పోల్చుకోలేరేమో! ఎంతలో ఎంతమార్పు వచ్చిందీ....అబ్బబ్బ.... ఎందుకీ ఆలోచనలు— అంత అందం వుండీ అనుభవించేవాళ్ళు లేకపోయిందని ఇదవడానికి!" అని మళ్ళా తనలో తానే విసుక్కున్నది సరళ. జడను భుజాలమీదుగా ముందుకు వేసుకొని రిబ్బను విప్పుతూ, "మొదట్లో ఎంత పెద్దజడ! తాను పాములా క్రిందకు వేలాడుతూ వుంటే నా జుట్టును చూచి నేనే గర్వపడేదాన్ని. అసలు కాస్త పైకైన దువ్వుకొని జడ వేసుకోవడమే ఎంతో కష్టమనిపించేది....ఆ మొదట కొన్నాళ్ళుగానే సగానికి సగం జుట్టు రాలిపోయింది. ....పోనీ ఈ పిల్ల పుట్టాక అయినా ఆయన నాకు దగ్గరౌతారని నిజంగా ఆశపడ్డాను. కాని—అది కూడా అయింది—అపుడు కల్పించి ఏడాదికే లక్ష్మి పుట్టింది. దాని బారసాల కాయన బెంగుళూరులో కాపురం ఉన్నారు.

అప్పటికి రాలేకపోతున్నానని ఒక్క ఉత్తరం ముక్కయినా రాయలేకపోయ్యారు. పెద్ద మనిషి! ఊళ్ళో అందరికీ పెద్దమనిషే—ఊళ్ళో ఏమిటి ఇంట్లో నా దగ్గరవు అంతే—ఎటొచ్చీ నా ఒక్క విషయంలోనే కాదు....పోనీ ఆ ఆస్తిగానైనా నాయందు కాస్త దయగా వుండా! కోడలు వచ్చిన వేళా విశేషం అంటూ మాటి మాటికీ దెప్పిపొడుపులు— అదేం పాపమో! అదేం మనుష్యులో! తన కొడుకును అదుపులో పెట్టుకోలేక నా మీద పడి ఏడ్చేవాళ్ళు. వాళ్ళను అని ఏం లాభం అసలు తప్పంతా ఆయనదే. సామెత చెప్పిన ట్లుగా—చేసుకున్న మొగుడు నీచంగా చూస్తే సీసీ నీటి అంతా....నిజమే.

మనిషి రూపసే కావచ్చు—పచ్చని బంగారు ఛాయలో చాలా ఆకర్షణీయంగానే ఉండవచ్చు—కడిమాయని ప్యాంట్లూ, పంచెలూ, ఖరీదైన సిల్కు లాల్చీలూ వేసుకొని, తెల్ల చేసులూ తొడుక్కొని, సిగరెట్లు కాలుస్తూ—ఉద్యోగం, పద్యోగం

## శ్రీ మురయా

లేకుండా స్నేహితులన్నీ వెంటేసుకొని ఊళ్ళో సరదాగా, స్నేహితులతో తిరిగే శ్రీమాను కల మనిషే కావచ్చు— కాని అబ్బ అంత అహంకారమా! అంత కోపమా! అంత నిర్లక్ష్యమా!....ఎందుకో అర్థంకాదు. తన స్వతంత్రానికి నేనేదో అడ్డంవస్తానేమో అనుకున్నారా— మొదట్లో ఆయనగారు చెప్పిందల్లా నమ్ముకొన్నా! ఏదో పెద్ద వ్యాపారం చేస్తున్నారని—పనిలో వచ్చిందని—తన కట్నాలూ అంతా అనవసరంగా తగలేసి సంపాదించిన బంగారం... రెండో కంటికి తెలియకుండా నన్నొదిలి తన గర్ల బంగారమూ—తీసి యిచ్చానే! తాను స్వేచ్ఛగా ఎక్కడెక్కడో తిరిగి తిరిగి నాగాని కోపంగా యింటికి వస్తే— ఎప్పుడు వచ్చినా నే నేమైనా విసుక్కున్నానా! ఏ ప్రతిఫలం ఆశించకుండానే సేవ చేశానే!....అయినా నా పిచ్చిగాని అటు వంటి మనిషిని మార్చడం నా తరమా—నన్ను పుట్టించిన బ్రహ్మ తరమా! ఆయనకూ తన కయినవాళ్ళంతా చెప్పిచూశారుగా, విన్నారూ!

వాళ్ళెవరికీ సాధ్యంకాని పనిని నేను సాధించాలని చూడటం నా వెర్రితనమే అయింది.

అందుకే నా ప్రయత్నాలన్నీ వ్యర్థమయ్యాయి. ఏదైనా తనకు కాస్త ప్రతిబంధకంగా కనిపిస్తేచాలు—ఊరికే అకారణంగా కోపం తెచ్చుకొని దేంతో పడితే దాంతో నే నాలుగు బాది స్వేచ్ఛగా వెళ్ళిపోయేవారు.— అబ్బబ్బ ఎందుకా పాత సంగతులన్నీ—తల పాడు చేసుకోవడం—పుణ్యమా? పురుషార్థమా?, అనుకొన్నదికళ్ళు పమిటకొంగుతో ఒత్తుకుంటూ సరళ. ఆమె యింతకు ముందు ఎన్నిసార్లో పాత విషయాలు జ్ఞాపకం చేసుకొని బాధ పడకూడదని నిశ్చయానికి వచ్చింది. కాని ఆ నిశ్చయాన్ని పాటించలేకపోవడము పరిపాటయి పోయింది. జడ వేసుకోవడం మానేసి జుట్టు ముడి వేసుకొని తన చిన్ననాటి ఫోటో ముందు పరధ్యానంగా మళ్ళీ చూడసాగింది సరళ.

ఆయన్ని నే నాకర్షించలేకపోవడానికి కారణమేమిటో కదా! నేను పెద్ద అందకత్తెను కాక పోయినా, అందవికారిని మాత్రం కాదు. కేవలం పల్లెటూరిదాన్ని కాదే! ఆయన ముందు ఎన్నడూ పెంకెతనంగా ప్రవర్తించలేదే! అసలేమిటో తెలియని ఆ తొలిరోజుల మట్టుకూ కొంత పెంకెతనం పోయిన మాట నిజమే. అపుడు నిజానికప్పుడు నా గోడవే తెలియదు—ఆయన్ని చూడంగానే నిలువునా వణికిపోయేదాను. నన్ను బుజ్జగించి, లాలించి లొంగ తీసుకోవడానికి బదులుగా ఎంత దౌర్జన్యం చేశారూ—అబ్బ! అంత హడలు కొట్టాలా ఏమిటి?—పోనీ ఆ విషయం అల్లా జరిగిపోయింది—గాని తర్వాత నే నెంతో వినయంగా మెలగుతూ వచ్చాను. కాని తర్వాత తర్వాత నా ముఖం చూడటానికే అంత అసహ్యపడేవారే! నేనంత అందవికారినా! కాదు—ఆయన దృష్టిలో నే నెంతమాత్రం కాదు—కాదుగనుకే నే ఆయనకంత అనుమానం. కానేపు నాకిట్లో నిలొవ్వకూడదు. నిర్బంధం. అంతులేని నిర్బంధం. అర్థంలేని అనుమానం. తనమాదిరిగానే—అంతా అలానే వుంటారని కాబోలు—తనకేం మహారాజులా మగవాడు, ఆడది పెట్టినా కరువు! అయినా అటువంటి వున్నదా లేదా—అన్న [illegible]—ఆనో స్వభావమూ ఆ స్వభావం మొదట్లో కన్నుప్పటి మెంటే పేమా. పోనీ నా స్వభావం బాగా తెలిసిం




"అరె! అప్పటికే యిప్పటికే ఎంత మార్పు!" అనుకుంది సరళ

తీర్యాతనైనా నామీద సానుభూతి కలిగిందా అని" అనుకొన్నది నిటూర్చుకుంటూ.

మంచో చెడో పోనీ అల్లాగే నాలుగు కాలాలపాటు ఆయన బ్రతికివున్నా నా బ్రతుకు అదోలా గడిచేది. ఒకప్పుడు కాక పోతే మరో అప్పుడయినా మనసు మారివుండే దేమో....అవును. ఆ మాటకొస్తే చివరిలో ఆ మనసు మారిందనే చెప్పాలి ఆ జబ్బు పడ్డప్పుడు....కాని ఎల్లా వచ్చిందో ఆ పాడు జబ్బు....అకస్మాత్తుగా వచ్చింది....ఆ జబ్బు విషయమై అసలు సంగతి బయటపడేసరికి తన వాళ్ళే ఆయన దగ్గరకైనా రాలేదు. కాని— ఎందుకో నాకాయనమీద నిజంగా జాలి కలిగింది. మనిషి అల్లా పుల్లలా అయి పోయారు. పాపం! ఎల్లాంటి మనిషి ఎల్లా అయిపోయారూ! ఆ సమయంలో నేను దగ్గిరవుండి అహోరాత్రాలు సేవ చేస్తూంటే మనిషి ఎంతో ఆశ్చర్యపోయారు. "సరళా నేను నిజంగా నీకూ....అసలు నాకీ సేవ ఎల్లా చేస్తున్నావూ? నామీద నీకు అసహ్యం కోపం కలుగలేదా? అని మళ్ళీ హీనస్వరంతో అడిగారు."....పాపం తన జీవితాధ్యాయం అంతం కాబోతోందని తెలుసును కాబోలు— కళ్ళవెంట నీళ్లు పెట్టుకొని "మాగు సరళా! నువ్వింక ఇంటికి వెళ్ళిపో—ఈ జబ్బు మంచిది కాదు....నిన్ను బ్రతికివుండగా సుఖపెట్టలేక పోయాను —నీకు అన్యాయంచేసి వెళ్ళిపోతు న్నాను" అంటూ విచారపడ్డారు. "లేదండి— మీ జబ్బు నయమవుతుంది కాస్త ధైర్యంగా వుండండి" అని నేనెంతో ఓదార్చాను. ఆ జబ్బు నయమై గండం గడవాలని ఎంతమంది దేవుళ్ళను మొక్కు కొన్నానో—ఏ దేవునికీ నామీద దయ కలుగ లేక పోయింది....పాపం! ముప్పయియేళ్ళ యినా నిండకముందే వెళ్ళిపోయారు.... ఇంతకూ నేను నిర్భాగ్యురాల్ని....చివరలో కలిగిన పశ్చాత్తాపంతో మా జీవితాలు ముందు ముందు సౌఖ్యమయం కాబోతున్నాయని కలలు కన్నాను — గంపెడాశతో అందరూ వద్దంటున్నా అక్కడే వుండి సేవచేశాను — కాని ఫలితం—జీవితం దుఃఖమయం చేసి వెళ్ళి పోయారు?" అని అనుకొంటూ తనకు తెలియకుండానే కన్నుల వెంట రాలుతున్న కన్నీటిని కొంగుతో తుడుచుకుంది.

"ఏమిటో—ఏం లాభం — అంతే ఎవరు ఎంతకాలం వుండాలో వుండి వాళ్ళదార్ని వాళ్ళు వెళ్ళిపోతారు. పోనీ నాకూ రాకూడదూ...." అబ్బబ్బ! ఏమిటా ఆలోచనలు — వెర్రి— ఒట్టి వెర్రి—వద్దని ఎన్నిసార్లు చెప్పాను — అని ప్రశ్నించుకొన్నది తనకు తానే చీదరించుకొంటూ. ఆ గదిలో కిటికీకి ప్రక్కగావున్న టేబిలుకు ఎదురుగా వేసివున్న పడక కుర్చీలో కూర్చొని ఏదో నవల చదువుకొందామని కొంతసేపు ప్రయత్నం చేసింది. కానీ పేజీలు తిరగవేయడమే గాని ఆ ప్రయత్నం ఏ మాత్రమూ కొనసాగలేదు. పుస్తకం మూసేసి టేబిలుమీద పడేసి కాసేపు కళ్ళు మూసుకొని కూర్చుంది. మరో నిమిషం గడిచింది అల్లాగే. అంతలో ఆమె దృష్టి ఎదురుగా వున్న గోడగడియారం మీద పడింది. ఆరు కొట్టడానికి మరో నిముషం వుంది. "సరిగ్గా నాన్నగారు వచ్చే వేళ అయింది. ఆయన వచ్చీరావడంతో "అమ్మాయి! కాఫీ ఇవ్వమ్మా—అంటారు— తానే ఇవ్వాలి. ఆయన పనులన్నీ తానే మాస్తుంది. తాను ఏమాత్రం విచారంగా కనిపించినా సహించలేరు. అబ్బ! ఈయనది ఎంత మెత్తని హృదయం — ఎంత దయా—ఎంత

ప్రేమా! నిదానం, మంచితనమూ ముద్దగట్టి రూపం చేస్తే ఈయన అయ్యారా అన్నట్లుగా వుంటారే!

మరి దౌష్ట్యాన్ని తట్టుకోవడము ఎంత కష్టమో మరి ఇంత మంచితనాన్ని, ప్రేమనూ భరించడం కూడా అంతే కష్టమనిపిస్తుంది.

ఎందుకమ్మా! అలా వున్నావూ"—అంటూ మాటిమాటికీ అనుగుతూ ఊరికే నే ఇదవుతారు. "నవ్వమ్మా నవ్వు—పాత సంగతులన్నీ పూర్తిగా మర్చిపో—చక్కగా నవ్వుతూ సంతోషంగా వుండు. ఇప్పుడు నీ కేం తక్కువ చెప్పు—కాస్త మనస్సు మరల్చుకోండే పని. చూడూ ఆ శ్రీరామచంద్రుడ్ని తలుచుకో అన్నీ మాయలా పోతాయి." అంటారు. పైకి అలా అంటారే గాని లోపల తాను ప్రతిక్షణమూ నా విషయమై విచారపడుతూనే వుంటారు. కాని పాపం ఆయనేం చేస్తారూ? లక్షణమైన సంబంధం అని ఏరికోరి చేస్తే అది ఇలా అయింది. తానొకటి తలిస్తే దైవమొకటి తలచాడు.... కాని ఏమైనా ఆయనకు ఈ ముసలితనంలో నావల్ల తీరిపోని బాధ కలిగించకూడదు" అని నిశ్చయానికి వచ్చింది సరళ. అంతలో గోడ గడియారం గంటలు కొట్టింది. 'ఎందుకన్నా ఈయన ఈ వేళ ఇంకా రాలేదూ!' అంటూ కిటికీలోంచి మెట్లవైపు బయటకు చూసింది. వస్తున్నారేమోనని ముకో నిముషం దాకా అలానే చూస్తూ వుండిపోయింది. అప్పటికే సంధ్య కిరణాలు నాలుగు వైపులా వ్యాపిస్తున్నాయి. పైనుంచి సన్నగా పడుతున్న వానజల్లు ఇళ్ళ వెలుగులోంచీ—దొడ్లలోంచీ విస్తారంగా ఉంగరాలు ఉంగరాలుగా సుడి తిరుగుతూ వస్తున్న పొగా కలిసి వాతావరణమంతా కమ్ముకొంటున్నది. సాయంసమయపు చలిగాలి ఒక్కసారిగా విసురుగా వీచుకొని గదిలోకి ప్రవేశించి మూలమూలలా తిరిగి కిటికీలోంచి మాయమయింది. తలుపు చప్పుడయ్యేసరికి ఒక్కసారిగా ఉలిక్కిపడి అటు చూస్తూ అరె! అప్పుడే ప్రొద్దుపోయిందే—హిరంవి మామగారు కూడా వచ్చేసింది. ఆయనతో గొడవ—హీ దీనిగురించి పెద్ద ఉపన్యాసాలు చెప్పుకుపోతారు—అదో పొడి—వా. అలా అనగూడదు—పాపం! చాలా మంచివారు ఆయన — అసలు వీళ్ళంతా కలిసి నా కేదో మంచి కలుగ చేయాలని చూస్తున్నారు. ఇదంతా అన్నయ్య పథకం—ఎందుకో వాడికి నామీద ఇంత ఆప్యాయత. ఏమిటో చెబుతాడు. నిజానికి వాడికి దేనికి రాజకీయాలూ నీ ఆంధ్రదేశ రాజకీయాల దగ్గర నుండి ప్రపంచ రాజకీయాలదాకా చెప్పుకు పోతాడు. పిచ్చి అన్నయ్య—ఏమిటో చెప్పుకు పోతాడు. చెబుతున్నంతసేపూ కొంత సరదా కాలం గానే వుంటుంది — కాని దానివల్ల నాకేం లాభం? మరి అన్నయ్య, వాడి మిత్రుడు మోహన్‌రావూ కలిసి మాట్లాడుకొంటూవుంటే చూడాలి తమాషా! భలే! నిజంగా వాళ్ళ సొంత ఇంటి విషయాల్లాగా — కొంపలు మునిగిపోతున్నట్లుగానే వాదించుకుంటారు. అబ్బ! ఆ మోహన్‌రావు గంభీరంగా మాట్లాడుతూవుంటే చూడాలి. నిజంగా నాకు నవ్వు వస్తుంది" అని సరళ ఒక్క మందహాసం చేసింది.

ఎర్రగా, సన్నగావుండే పెదవులపై మధుర మందహాసంతో, తెల్లని చక్కనైన పళ్ళ వరుసతో, వంపులు వంపులు తిరిగి వుండే జుట్టుతో మోహన్ ఆమె కళ్ళముందోసారి కనిపించినట్లయింది.

అప్పుడు అతని కన్నుల్లో ఏదో గొప్పతనం వుంది. అవి ఎంతో గంభీరంగా—విజ్ఞానాన్ని వెదజల్లుతున్నట్లుగా — చిరునవ్వులను మాధుర్యంలో కలిపి ఒలకపోస్తున్నట్లుగా సానుభూతి స్ఫోరకంగా కన్పిస్తాయి. అప్పుడు—చాలా ఆప్యాయంగా కన్పిస్తాయి. అసలా—కొందరి సౌందర్యమంతా కన్నుల్లోనే వుంటుంది. ఆ అప్పుడు మరి కొందరి దుష్టత్వం అంతా వాటిల్లోనే ప్రతిఫలిస్తుంటుంది. రెండూ నిజమే!... ఆయన కళ్ళూ, ఆ చూపులూ నా కెప్పటికీ జ్ఞాపకమే! ఎప్పుడూ ఎర్రవారగా వుండేవి. కాస్త కోపం వచ్చిందా చింతనిప్పుల్లా అయిపోయేవి! దౌర్జన్యం—అహంకారం వాటిల్లోనే తాండవిస్తుండేవి! కాని....ఏమిటో....వ్యక్తిలో వుండే వస్తువు ఒక్కటే అయినా ఎంత వైవిధ్యం వుంది!

"మోహన్‌రావూ ఒకొక్క సమయాల్లో చాలా గమ్మత్తుగా కన్పిస్తాడు" అని అనుకొంది సరళ. అంతలో ఆమె ముఖం వివర్ణమయింది. అప్పుడు మోహన్‌రావూ భలేవాడే! అతన్ని నేను గనక క్షమించాను. మరొకత్తెయితేనా! ఎంత అల్లరి పెట్టేవాళ్ళో!.... అబ్బ... చివరి కెంత మోసం చేశాడూ!.... అయితే అతను నిజంగానే మోసం చేశాడా!


# కోతి మార్కు నల్ల పళ్ళపొడి

స్థాపితము 1911




హైద్రాబాద్ బ్రాంచి: సుల్తాన్ బజార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎదురుగా హైదరాబాదు. (దక్కన్).

అందులో నా తప్పేమీ లేకపోలేదా? వుంది— అతను రమ్మంటే మట్టుకూ అతనితో రెండో ఆటకు సినిమాకు ఎందుకు వెళ్ళాలి! పోనీ వెళ్ళినా ఆట బాగుండలేదని తిరిగి అతని కార్లోనే వచ్చేస్తూ దారిలో హోటల్లో టీ పుచ్చుకోవడానికి ఎందుకు ఆగాలి! సరాసరి ఇంటికి వచ్చేయకూడదూ? అవును, నిజమే. ఇల్లా వెళ్ళడమే తప్పయిపోయింది. తప్పు తప్పన్నాగ తప్పు...అవును నాదే తప్పు..." అని మళ్ళీ మళ్ళీ అనుకుంది. సరళ కా విషయమంతా మళ్ళా ఓసారి జ్ఞాపకం రావడం మొదలు పెట్టింది. అప్పటికి దాదాపు పదకొండు అయింది. ముందుగదిలో సరళా మోహన్ వాళ్ళిద్దరే కూర్చుని ఏదో మాట్లాడుకొంటున్నారు. ఇప్పటిలోనూ మోహన్ ఏదో ఎక్కువగా మాట్లాడుతున్నాడు. సంఘ జీవితాన్నిగూర్చి, సంఘ సంస్కరణోపాయాలను గూర్చి దీర్ఘంగా చెప్పుకుపోతున్నాడు. ఆస్తి అంతా తన చేతిలోకి రాగానే దాన్ని పూర్తి మానవసేవకై ఉపయోగిస్తానని, తన జీవితమే అందుకు అంకితం చేస్తాననీ చెబుతున్నాడు. అతడా పనులన్నీ నిశ్చయంగా చేయగలడనీ—చేసి తీరుతాడనీ సరళకు దృఢ విశ్వాసం ఉంది. అంతలో ఒక్కసారి జోరున వర్షం కురవడం మొదలు పెట్టింది. అది పెద్దదై కుంభవర్షం అయింది — కుండలతో ఎత్తి క్రుమ్మరించి నిలిచి కురుస్తోంది. మేఘాలు ఆకాశం అంతా ఆవరించుకొన్నాయి.

"ఏమిటో ఈ వూళ్ళో అనుకోకుండా వర్షం కురుస్తుంది. ఉన్నట్టే వుండి ఎక్కడ్నించి వస్తాయో ఏమో మేఘాలు వచ్చేసి— ఆకాశం అంతా కమ్మేసి నీళ్ళు దిమ్మరించేస్తాయి" అన్నది సరళ.

"నిజమే—కాని ఈయేడాది దేశంఅంతటా వర్షాలు ఎక్కువగానే వున్నాయి. నెలరోజుల్నించి ఒక్కటే వర్షాలు. ఈ అకాల వర్షాల వల్ల—పంటలు ఏమయిపోతాయో—ఏమో! అసలే జనం తిండికి ఇబ్బంది పడుతున్నారు. ఈ వర్షాలవల్ల పంట దెబ్బతిన్నదా—ఇంకేముంది జనం అల్లాడిపోతారు. పాపం! పేద వాళ్ళకే ఏమొచ్చినా వస్తాయి కష్టంమూళ్ళు" అన్నాడు మోహన్.

అంతలో ముందు ఆ వీధివీధంతా, తర్వాత మరో క్షణానికి ఊళ్ళో అంతటా విద్యుద్దీపాలు పోయాయి. నిబిడ గాఢాంధకారము అంతటా అలముకొని పోయింది. సముద్రపు హోరు మరీఎక్కువగా వినిపిస్తోంది. ఎక్కడో దూరంగా ఎవరి పంచల్లోనో ఉన్న కుక్క మధ్య మధ్య భొయ్యిమని అరుస్తోంది. ఇంటికి ముందు ఎనభై గజాల దూరంలోవున్న రోడ్డు మీద అలికిడే లేదు. మోహన్ ఎందుకో మాట్లాడటం మానేశాడు.

"అరె! అదేమిటోయ్ లైట్లు పోయాయి! ఊరంతటా ఒక్కసారి పోయాయేమిటి? చూశావా ఎంత విచిత్రమైన మార్పో! ఒక్క నిముషంలో కటిక-చీకటి మయమైపోయింది!" అన్నది సరళ.

"అబ్బే! ఏం లేదు. మరో నిముషంలో మళ్ళీ వచ్చేస్తాయి" అన్నాడు మోహన్ వెనక్కు సోఫాలో జారగిలపడుతూ.

భయాన్ని కొలుపుతూ, హోరుమని ఈదురు గాలి వీస్తోంది. జల్లు కొంత, కిటికీల్లోంచి గది లోనికి కూడా కొట్టింది. సరళ తను కూర్చున్న కుర్చీకి దగ్గరగా వున్న కిటికీ రెక్కలు మూసి మళ్ళీవచ్చి కూర్చుంది. మోహన్ కదలకుండా కూర్చొని మధ్య మధ్య 'పాడువాన' 'పాడువాన' అంటున్నాడు. సరళ ఆ నిశ్శబ్దవాతావరణాన్ని—ఆ నిబిడ నిశీథాన్ని భరించలేక పోయింది. ఆమె హృదయంలో ఏదో భయం కలిగింది. "ఛా ఛా, చిన్నపిల్లలా నేను భయపడుతున్నానేమిటి?" అనుకొన్నది సరళ.

భూ నభోంతరాళాన్ని దద్దరిల్ల చేస్తూ మేఘం ఉరిమింది. అప్రయత్నంగా "మోహన్! నాకు భయమేస్తోంది" అన్నది సరళ.

"భయమా! అదేమిటి ఈ కాస్సేపుకి, మెరుపుల్ని చూసి భయపడతారా ఎక్కడైనా? భలే పైగా మీరు నాకంటే పెద్దవారు కూడానూ!" అన్నాడు మోహన్. సరళ మెల్లగా లేచివెళ్ళి మోహన్ సోఫాకు దగ్గరగా వున్న కిటికీ దగ్గర గాఢ నిశీథంలోకి చూస్తూ నిలబడింది. మెరుపు మెరిసినప్పుడల్లా గది అంతా ఒక్కమారు వెలిగి మళ్ళీ అంతలో చీకటిగాఢమవుతోంది. "మోహన్! నాకు నిజంగానే భయమేస్తోంది" అంది సరళ మళ్ళీ. "ఏం ఫరవాలేదు" అన్నాడు మోహన్. "అది కాదు—ఓ నౌకర్ను పిలిచి లాంతరొకటి వెలిగించి తీసుకొని రమ్మనుఅంది" సరళ. అవును నువ్వు చెప్పడము బాగానే వుంది. వాడు ఎక్కడో దొడ్లో పాకలో ఉన్నాడు. ఈ వానలో వాడిదగ్గరకు వెళ్ళడమెల్లా—వాడ్ని నిద్రలేపడమెల్లా!—అయినా ఈ లోపల లైట్లే వస్తాయి" అని "అయినా కేక వేస్తానుండు" అని అతను లేచి కొంచెం తడుముకొంటూ గుమ్మందగ్గిర నిలబడి పెద్దగా కేక వేశాడు. కాని ఆ హోరుగాలిలో అతని కేక గదిలో వున్న సరళకే సరిగ్గా వినబడలేదు. ఒక్క నిముషం అక్కడే నిలబడి మళ్ళీ తన స్థానానికి చేరుకుందామని మెల్లగా వస్తున్నాడు మోహన్. అతనలా వస్తూవుండగా బ్రహ్మప్రళయంగా ఉరిమింది. పెద్ద శబ్దం చేస్తూ నిప్పులు చెరుగుతూ ఓ పిడుగు సరిగ్గా వాళ్ళ దొడ్డి ఆవరణలోనే పడ్డది. అది చూసీ చూడటంతోటే సరళ "అమ్మో!" అని పెద్దగా కేక వేసి తనకో గజం దూరంలో వున్న మోహన్ చెయ్యిపట్టుకొంది. "అదేమిటి అల్లా వణికిపోతున్నావు!" అన్నాడు ఆమె చేతిని దగ్గరగా తీసుకుంటూ.

సరళ "ఏమో!" అన్నది. మోహన్ భయం లేదంటూ ఆమె వీపుమీద అరచేత్తో చరిచాడు. అంతే! అతనిలో ఏదో మార్పు వచ్చింది. వరదలాగా పట్టరాని ఆవేశం వచ్చింది. ఆమెను ఒక్కసారి రెండుచేతులతోనూ అందుకొని గభాలున తన వక్షస్థలానికి హత్తుకున్నాడు. సరళ మొదట నిశ్చేష్టురాలై పోయింది. నోటమాట రాలేదు. మనిషి నిలువునా కంపించిపోయింది. ఏం చెయ్యాలో వెంటనే తోచలేదు. రెండు క్షణాలు గడవక ముందే అతన్నుండి విడిపించుకోవాలని ప్రయత్నం చేసింది. అతని గాఢాలింగనమునుండి విడిపించుకోవడము ఆ క్షణంలో తన తరము కాదేమోననిపించింది. పిల్లి నోట్లో చిక్కిన ఎలుకలా బలహీనురాలై పోయింది.

అతని శరీరమంతా ఆవిరి గ్రక్కింది. సరళ నిస్సహాయ స్థితిలో మరో క్షణం అలాగే అతని కౌగిలిలో ఉండిపోక తప్పింది కాదు. అతను పెదిమల్ని ముద్దాడటానికి ప్రయత్నం చేశాడు కాని వీలులేక పోయింది.

మరో నిముషానికి లైట్లు వచ్చాయి. అప్పటి కాతని ఆవేశంయొక్క ఔద్ధత్యం తగ్గింది. సరళ విడిపించుకోడానికి మళ్ళా ఓసారి బలీయంగా ప్రయత్నం చేసింది— అంతలో ఆమె ఎక్కడలేని బలంతో "వద్దు వద్దు" అని ఎక్కడ్నించో పెకలించుకొని వస్తున్న మాటలతో అవతలకు నెట్టేసి తను దూరంగా వెళ్ళి గుమ్మందగ్గిర నిల్చొంది. జరిగిన సంగతంతా సరళకు ఒక్కసారి స్ఫురణకు వచ్చింది. ఒక్కమాటు అతన్ని ఏమేమో అందామనిపించింది. అతను మాట్లాడకుండా సోఫాలో కూర్చొని మరోవైపు చూస్తున్నాడు. "ఛీ! ఏంపని చేశావు మోహన్!.... ఇట్లా చేస్తావని నేనెన్నడూ అనుకోలేదు" అన్నది సరళ. మోహన్ మారుమాట పల్కలేదు. ఎందుకో చేతులు మొహంమీద కప్పుకొని మౌనంగా కూర్చున్నాడు. సరళ కోపంగా చరచరా వెళ్ళి చేతులుతీస్తూ, "ఏమీ మాట్లాడవేం?" అంది. కాని మరుక్షణంలో అతనివంక చూస్తూ "అదేమిటి మోహన్! నవ్వా — ఏడుస్తున్నావా?" అన్నది సరళ కొంచెం గొంతుక పెద్దది చేసుకొని. మోహన్ నిజంగానే ఏడుస్తున్నాడు. అందువల్ల వెంటనే ఏమీ మాట్లాడలేదు. "ఎందుకూ

"ఏడుస్తున్నావు?" అని దగ్గిర నిలబడి మళ్ళీ మళ్ళీ ప్రశ్నించింది.

"ఇప్పుడు నువ్వు అన్నట్లుగా—తప్పు చేసినందుకు" అన్నాడు మోహన్, ఒక్కొక్క మాటే మెల్లగా అంటూ. ఇద్దరూ మాట్లాడకుండా అల్లా వుండిపోయారు.

మరో పది నిముషాలదాకా ఎవ్వరూ ఏమీ మాట్లాడుకోలేదు. బయట రోడ్డుమీదకూడా అంతా నిశ్శబ్దంగా వుంది. వర్షం చాలావరకు తగ్గిపోయింది. కొంచెం జల్లు ఇంకా పడుతూనే వుంది. రోడ్డుమీద నీటి ప్రవాహాలు వేగంగా పల్లపు ప్రాంతాల్లోకి విశ్రాంతి తీసుకొందామని పరుగెత్తుకుపోతున్నాయి. మోహన్ మరోవైపు తిరిగి అరచేతిలో గడ్డం పెట్టుకొని మోచేతిని కాళ్ళమీద ఆనించి కూర్చున్నాడు.

"మోహన్!....మాటాడవేం? టైమెంత అయింది?"

"పన్నెండూ" అన్నాడు మోహన్.

"సరే నేనింక వెళ్ళిపోతాను" అంటూ చరచరా గుమ్మందాకా వెళ్ళి నిరామయంగా వున్న రోడ్డుమీదకోసారి చూచి—అక్కడే ఆగిపోయింది. "చూడండీ, సరళాదేవిగారూ! తప్పంతా నా నెత్తినే రుద్ది—నా హృదయాన్ని గాయపరచి కోపంగా వెళ్ళిపోకండి—అయినా నా తప్పుని క్షమించండి-మీరు నన్ను క్షమిస్తాననుకోను-పోనీ శిక్ష ఇక్కడే విధించి వెళ్ళండి....క్షమించమని మళ్ళీ ప్రార్థిస్తున్నా" అని ఇంకా ఏమో చెప్పబోయి చెప్పలేక అల్లాగే వుండిపోయాడు.

"అవన్నీ తర్వాత చూచుకొందాము—ముందు నేను వెళ్ళిపోవాలి."

"అహా అల్లా కాదు — ముందు నన్ను క్షమించానని చెప్పండి."

"లేకపోతే—నాకేం భయంగా లేదు—స్వయంగా వెళ్ళిపోగలను."

"అబ్బే! అదికాదు—అయినా ఎందుకు—మీకు ఇంకా కోపం తెప్పిస్తున్నానేమో! క్షమించండి" అంటూ చరచరా మోహన్‌రావు గదిలోంచి వెళ్ళిపోయి మరో నిముషంలో కారు తీసుకొనివచ్చి—"పదండి, ఇంటి దగ్గిర దిగబెట్టి వస్తాను" అన్నాడు.

సరళ మారుమాట చెప్పకుండా వెనక సీటులో ఎక్కి కూర్చుని ఒక సుదీర్ఘమైన నిట్టూర్పు విడిచి, వెనక్కి జారగిలపడుతూ "అమ్మయ్య!" అని అప్రయత్నంగా అనుకొని తాపీగా కూర్చున్నది.

ఇంటికి వెళ్ళేదాకా ఆమె చెవుల్లో అతను చివరకు అన్న మాటలు గింగురుమంటూనే వున్నాయి. "ఎందుకబ్బా—ఈ విషయమంతా ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది?" అంటూ సరళ తనన్ను తానే ప్రశ్నించుకొంది.

"అవును అల్లా జరిగింది ఆ విషయమంతా. అందులో తప్పెవరిదీ—పూర్తిగా తనదేనా? ఆ నిజమే, ఆ వయస్సులో ఉన్న యువకుణ్ణి ఉద్రేకపరిచే అవకాశాన్ని నేనే కల్పించాను. 'నాకు భయమేస్తోంది' అని అప్పుడు అనకుండా వుండవలసింది....ఏమిటో అనుకొంటూ మిప్పుడు—ఆ స్థితిలో నేనెందుకన్నానో—ఎందుకా పరిస్థితిలోకి వచ్చానో నాకే అర్థం కాదు" అనుకొన్నది సరళ. ఆ విషయమంతా ఇప్పుడొక్కసారి జ్ఞాపకమొచ్చేసరికి మనస్సులో ఏదో మార్పు వచ్చింది. భయాందోళనా పూర్వకమైన భావాలు అలల్లాగా ఆమె మనస్సులో కదిలాయి. అది భయమూ—అవమానమూ—తన కిష్టంలేని పని జరిగినందుకు కోపమూ—ఏదో చెప్పలేని బాధ శరీరమంతా ఆవరించింది.

"ఏమి టిది ఇంతకోపం వచ్చింది. ఎందుకీ కోపం—నియమ భంగం జరిగినందులకా? ఎవరి కోసం ఈ నియమాలన్నీ—అయినవాడు లేకపోయినప్పుడు....అయితే నియమాలే అక్కర్లేదా?" అని మళ్ళీ తనకు తానే ప్రశ్నించుకొన్నది సరళ పమిటకొంగుతో చెమటపట్టిన మొహం తుడుచుకొంటూ.

అవును మోహన్‌తో పరిచయం చివరకిల్లా పరిణమించింది. అల్లా అవుతుందని ఎన్నడూ అనుకోలేదు; అతనూ అనుకొని వుండడు.

అతను అటువంటివాడు కాదు—అతను ఎన్నడూ నన్ను కవ్వించలేదు—అటువంటి కొంటె ప్రయత్నాలేమీ చెయ్యలేదు—అసలు మొదట్లో నా పరిచయాన్ని అతను లెక్క పెట్టేవాడే కాదు.

నిజమే—అన్నయ్య నా కాతని పరిచయం కలిగించినప్పటినుంచీ [illegible] కావాలని ఆ పరిచయాన్ని పెంచి పెద్దది చేసుకొన్నాను. అతని మీద ఎంత గౌరవం, ఎంత అభిమానం ఏర్పడ్డాయి! ఎందుకో కొందరిమీద ఇట్టే గౌరవమేర్పడుతుంది!

అతని సాంగత్యం లభించిన ఏడాదిలోనూ నాలో ఎంత మార్పు వచ్చింది! ఎన్ని విషయాలు నేర్చుకొన్నానూ! ఎన్ని విషయాలు నేర్చుకోవలసినవి వున్నాయని తెలుసుకొన్నాను! అతను విజ్ఞాన సంబంధమైన విషయాలు మాట్లాడుతుంటే—అతని దృష్టి మరే విషయంమీదకూ పోదు. కాస్త పరధ్యానంగా కన్పిస్తే ఎంతో కోపగించుకొనేవాడు.

అవును ఏ విషయం చెప్పినా—ఓ పెద్ద ఋషిలా చెప్పుకుపోయేవాడు. ఎంత గొప్పగా మాట్లాడతాడూ! అప్పట్లో అతని ఔన్నత్యాన్ని పోల్చుకోడానికి ఉపమానంకోసం—ఆలోచించి — ఆలోచించి హిమాలయాలు ఒక్కటే సరిగా సరిపోతాయనుకొన్నాను.... ఏమిటో అతన్ని గురించి ఏం జ్ఞాపకమొచ్చినా ఇప్పటికీ అతనిమీద అభిమానమే కలుగుతోంది.

మొదట్లో అతను నన్ను చూచి చీదరించుకొంటున్నాడేమోనని భయపడ్డాను. పూర్వం పని పాటలతో మొద్దుబారిన అరచేతులనూ, ఎక్కువగా తడిలో తిరగడంవల్ల అసహ్యంగా పగిలిన కాలివేళ్లనూ అతనికి కన్పించకుండా చెయ్యడానికి ప్రయత్నము చేసిన మాటా వాస్తవమే.

అతను నాకన్న ఉన్నత కుటుంబానికీ—ఉన్నత స్థాయికీ చెందిన వ్యక్తియనీ, నాకూ అతనికీ మధ్య సాంఘికమైన పెద్ద అఘాతం వున్నదని గ్రహించినప్పుడు చాలా విచారించాను. అతని విజ్ఞానాన్నీ, నా అజ్ఞానాన్నీ పోల్చి చూచుకొన్నప్పుడల్లా ఆ అఘాతం భయంకరంగా అవుపించేది.

మొదట్లో అతనితో స్నేహం చెయ్యడానికి నే నర్హురాల్నా అనుకొన్నాను. అందాకా ఎందుకూ అసలతను పీల్చే గాలినే నేనూ పీల్చేందుకైనా తగుదునా అనుకొన్న క్షణాలూ లేకపోలేదు.

నిజం చెప్పాలీ అంటే—అతని స్నేహాన్నీ—అతని సానుభూతినీ నేను మనసారా వాంఛించాను. అతనిలాంటి మిత్రుడు నాకు లభించినందుకు అప్పట్లో ఎంతో సంతోషించాను! ....కాని ఎంతలో ఎంతమార్పు వచ్చింది! నా ఒంటరితనమే దానికి కారణమా? కాదు, ఎంతమాత్రం కాదు. ఎన్నిసార్లు నే నాతనితో ఒంటరిగా కూర్చొని మాట్లాడలేదూ! అసలు నా స్నేహం అల్లాగే అభివృద్ధి అయింది.

ఆ రోజున—ఒక మధ్యాహ్నం పూట వాళ్ళిల్లు చూపటానికి నేనూ, అన్నయ్యా కలిసి వెళ్ళాము. మేడమీద అతను చదువుకొనే గది అంతా చూపించాడు. చుట్టూ మొదటిదీ పెద్దహాలు—దాన్నిండా ఎక్కడ చూచినా పుస్తకాలే. వరుసలు వరుసలుగా పుస్తకాలన్నీ బీరువాలలో చక్కగా సర్దబడి వున్నాయి. అతను మాకు ముందు నడుస్తూ "ఇదిగో నండీ—ఇవి సంస్కృత గ్రంథాలు—ఇవి పురాణాలు—ఇవన్నీ తెలుగు పుస్తకాలు—ఈ చివరివన్నీ ఆంగ్ల గ్రంథాలు" అంటూ అవన్నీ మాకు చూపించాడు. నా కున్నటిని

(మిగతా 63 వ పేజీలో)

# అంతులేని......

(31 వ పేజీ తరువాయి)

మాకు పరిచయం చేశాడు—మహాకవుల, మహా పండితుల పేర్లూ వాళ్ళ పుట్టుపూర్వోత్తరాలను గురించి చెబుతూ.

నాకు నిజంగా ఆశ్చర్యం వేసింది. మానవులకు పనికివచ్చే ఇంత విజ్ఞానం—పుస్తకాలలో పొందుపరచబడివున్నదా అని. ఆ పుస్తకాలన్నీ నా మీదకే ఒరుగుతూ నన్ను అణచివేస్తున్నాయా అనిపించింది. వాటి మధ్యగా నడుస్తుంటే ...ఆ వేదాంతులూ, మహాపండితులూ—ఆ మహాకవులూ—తలలు బయటకు పెట్టి నవ్వుతూ నన్నే చూచి వెక్కిరిస్తున్నారా అనిపించింది.

అవును, ఆ తర్వాతనే మా స్నేహం నిజంగా అధికమైంది. ఆ పుస్తకాలలోవున్న విజ్ఞానంలో కొంత భాగమైనా సంగ్రహించాలనే పట్టుదల నాలో ఎక్కువైంది. అతనందుకు నాకు సాయమయ్యాడు. మేమిద్దరమూ—అవును ఒంటరిగానే కూర్చుని అనేక విషయాలు మాట్లాడుకొన్నాము. నా సందేహాలకు చాల సహనంతో సమాధానాలు చెప్పేవాడు.

"అనేక గ్రంథాలనుండి అనేక విషయాలు చదివి వినిపించేవాడు. శ్లోకాలూ, పద్యాలూ—ఒకటేమిటి అనేకం చదివి అర్థాలు చెప్పేవాడు—నిజం—అతని కంఠస్వరం ఎంత మధురమైందీ! అతను మాటాడితే—గంభీరంగా వుంటుంది—నిశ్శబ్ద నిశీథంలో చిరుగంటలు మ్రోగినట్లుగా వుంటుంది. పద్యం చదివినా—శ్లోకం చదివినా—వీణమీటినట్లుగా వుంటుంది....అవును అతను నా కెంతో ఉపకారం చేశాడు. సౌందర్యమంటే ఏమిటో—సౌందర్య రసాస్వాదన అంటే—ఏమిటో తెలియజేశాడు. నా కో మార్గం చూపించాడు. చీకటి కోణాల్లోంచి నన్ను వెలుగుబాటలోకి తీసికొనివచ్చాడు....అవును—అంతా సత్యమే—చేసిన ఉపకారాన్ని మర్చిపోను....కాని ఆ రోజు రాత్రి జరిగినదానికే కారణం తెలియకుండా వుంది. ఆ హిమాలయ పర్వతమే క్రిందకు వంగి—నన్ను—నిర్భాగ్యురాల్ని ముద్దాడింది. అయినా నేను అంగీకరించలా—అసలు నేనెల్లా నిరాకరించగలిగానో.... అతనిమీద అభిమానం లేకనా—అభిమానం, గౌరవం—వేరూ—ఇది వేరూ. అవును, ఒక సంప్రదాయంలో పెరిగిన నా రక్తం తిరగబడ్డది. అది సరేగాని అత నెందుకలా ప్రవర్తించాడబ్బా!" అని మళ్ళీ మళ్ళీ తన్ను తానే ప్రశ్నించుకొంటూ పిడికిలి బిగించి దాన్ని రెండో అరచేతులో కొడుతూ ఆలోచించడం మొదలు పెట్టింది సరళ.

"పోనీ అతనూ చెడ్డవాడా.. ఛా ఛా కాదు—అతను మంచివాడే—అదేదో హఠాత్సంభవమైన విషయం" అని ఓ నిర్ణయానికి వచ్చి కొంతసేపు మౌనం వహించింది.

"పోనీ అతను సంఘసంస్కారి నాతో ననంటున్నాడుగదా....ఆ అవకాశం నేనే పుచ్చుకుంటే....ఏమిటీ–ఏమిటీ ఎంత అన్యాయంగా, అధర్మంగా ఆలోచిస్తున్నావు? అటువంటి వాటికి నా రక్తంలో ఏ అణువూ ఒప్పుకోదు. వద్దు, వద్దు—మళ్లా ఆ వ్యవహారాలే వద్దు—ఆ తోడు మంచిదే గానీ—చెడ్డదే గానీ....ఆ సౌఖ్యమూ వద్దు—ఆ కష్టనిష్ఠురాలూ వద్దు—ఆ ఆనందంలో లవలేశమైనా మిగలదు సరికదా అపనిందా రేఖమాత్రం కొనసా మిగిలిపోతుంది....వద్దు వద్దు ప్రభూ! వద్దు అటువంటి పాపపు ఆలోచనే వద్దు—ఏ జన్మలో చేసిన పాపమో ఇప్పుడు అనుభవిస్తున్నది—చాలక మరో జన్మకు పాపాన్ని పోగుచేసుకోవడమా? నా విషయం ఎల్లాగున్నా—అతని విషయంలో అటువంటి ఆలోచనే అధర్మం—అన్యాయం—నాదేముంది? నా జీవితం అయిపోయినట్లే—అతని జీవితమంతా ముందే వుంది. అతను ముందు ముందు ఇంకా పైకి వస్తాడు. రావచ్చు—రావచ్చు ఏమిటి–తప్పక వస్తాడు. అవును. ఎందుకు రాడూ? ఇంత సుగుణ సంపత్తి—ఇంత సంపదా వున్నప్పుడు తప్పక మహోన్నతస్థాయిని అందుకొంటాడు అవునా—ఆ అందుకోబోయేటప్పుడు ఈ విషయం పెద్ద ప్రతిబంధక మవుతుంది. అతని జీవితానికి కళంక మవుతుంది. అందరూ వేలెత్తి చూపిస్తారు. చెప్పి పొడుస్తారు. అవమాన పరుస్తారు. నిజంగా అల్లా జరిగితే అతను పతనమై పోతాడు. దాని కంతటికీ కారణం?—నేను. అవును నే నవుతాను. ఛా! వీల్లేదు. అల్లాగా జరగనివ్వను. అతన్నింక కన్నెత్తి చూడను. అంతే. అదే బావుంది. అల్లాగే చేస్తాను. అసలతనితో నాకు పరిచయమే కలుగలేదనుకొంటా. అంతే. అంతే" అనుకొంది సరళ మళ్లా మళ్లా.

"మరయితే—నే నింక ఏం చెయ్యాలి? చదువుకోవాలి! చదువుకోనీ? చదువుకొని విజ్ఞానవంతురాలినై—ఆకాశంలో—గాలి చెదిరిస్తూ, ఎదురీత ఈదుతూ వెళ్ళే పక్షిలా కష్టాలను వెనక్కు నెట్టివేసుకుంటూ—కలత కలిగించే గాథలన్నీ మర్చిపోతూ ముందుకు వెళ్ళాలి. బాగా అన్నావు. మరి దాంతో నా సమస్యలన్నీ తీరిపోతాయా?

"ఓస్! వాటికేమిటి? ప్రపంచంలో ఎన్ని సమస్యలు లేవూ! రోజు రోజు కొత్త సమస్యలు పుడుతూనే వున్నాయి. కాని అల్లాంటి స్థితిలో కూడా ప్రపంచం వేగంతో ముందుకు సాగిపోతోంది. అంతే దాన్ని నువ్వూ అనుసరించు. వెనకపడితే అణిగిపోతావు." నిజం బాగా చెప్పావ్. సరిగ్గా అతను చెప్పినట్లుగా చెప్పావు.

కానీ, మోహన్‌రావూ ఎంత అన్యాయం. అడుగో మళ్ళా మొదలూ. అసలు నీకతనితో పరిచయమే లేదుగా.

అంతే—అంతే....అతను నాకు తటస్థపడలేదనుకుంటా. ఆ ఒక్కరోజూ ఆవిధంగా జరగకుండా ఉంటే ఎంత బాగుండేదీ! పోనిద్దూ గొడవ. ఇతరులపై నిందారోపణ చేస్తూ ఉండకూడదు. సరే ఏదో జరిగింది. అంతా మర్చిపోతాను. ఇంతకు ముందు కల్గిన బాధల్లో ఇదొకటి అనుకొంటాను. కాని ఒకటిమాత్రం విచిత్రంగా వుంది. అతనూ ఆ

## వేత్తృత్వం

'ఆర్థిక వేత్త అంటే ఏమిటి?' అని వుపాధ్యాయుడు అడిగాడు.

"డబ్బు వున్న వాళ్ళను గూర్చి కాక డబ్బును గురించి యెక్కువ తెలిసినవాడు ఆర్థిక వేత్త" అన్నాడు విద్యార్థి.

సమయంలో మా వాడు గదా—యేమవకూడ గదా! దౌర్జన్యం చేయకుండా ఎల్లా వుండ పోగలిగినట్టా అని. చివరకు అతనే దుఃఖ పడటమేమిటో? అవును...అదే కారణం అయి వుంటుంది...అంతటి ఆవేశంలో వున్నప్పుడు పిడుగులా వచ్చిన నా త్యాగకారాన్ని అతను తట్టుకో లేక పొయ్యాడు. అంతకు మించి ప్రవర్తించటానికి అతని స్వాభిమానం అడ్డు వచ్చింది. అతని మంచితనం అడ్డువచ్చింది. నా అయిష్టత అడ్డు వచ్చింది. అన్నను, నాగరికత అడ్డువచ్చింది. అందువల్లనే వాడు కాదనంగానే వెళ్ళి దూరంగా కూర్చున్నాడు. అంతటి ఆవేశాన్ని ఒక్క మాటు — అన్ని విషయాలు అర్థమవచ్చినమీదట—అణగార్చే సరికి దుఃఖ మేదో పొంగివచ్చినట్టుంది. అంతే అయి వుండాలి. ఏమైనా అతను మంచి వాడనే చెప్పాలి. అనుకొన్నది సావిత్రి. "నిజంగా ఆ సంఘటన నా జీవితానికి కళంకమే అవుతుందా? ఎల్లా అవుతుంది! ఏముంది మర్యాదం చేశానని? అంత చిన్న తప్పులు కూడా చెయ్యకుండానే వున్నారా — ఈ మానవులు. నా స్థితిలో వున్న వాళ్ళంతా?— అయినా ఎందుకీ పప్పుడు నాకీ వితర్కం?" అని మళ్ళీ పూర్వ నిశ్చయానికి వచ్చి కాసేపు మౌనం వహించింది.

అంతలో మేడ మెట్లమీద నుండే "అత్తా, అత్తా" అంటూ విమల వస్తోంది. "ఇదే భలే పిల్ల! పిట్ట కొంచెం కూత ఘనమున్నూ! పిల్ల చూస్తే పదమూడేళ్ళయినా లేవు. అప్పుడే హైస్కూలు చదువు పూర్తికావస్తోంది.... ఎంతసేపూ సినిమా కబుర్లు, తెలుసు మించిన కబుర్లు చెబుతుంది. ఆ తార వీణ్ని ప్రేమించిందనీ, వాడు దీని ప్రేమలో పడ్డాడనీ, అది అందులో బాగా నటించిందనీ, అతను మరొక దానిలో తేలిపోయాడనీ ఏమిటో చెబుతుంది. ఎందుకు దీని కా కబుర్లన్నీ, ఎక్కడ సంపాదిస్తుందో ఏమిటో ఈ భోగట్టాలన్నీ. పైగా నేనత్తగారి వేషానికీ, కాసేపా చిన్నకోడలు వేషానికీ, ఇప్పట్లో వున్న నటీమణు లందరికంటే వెద్యులెట్లు సరిగా సరిపోతామట. బాగానే వుంది. అంతటితో వూరుకొంటే బాగానే వుంటుంది. నేను ఒప్పుకొంటే మా యిద్దరి ఫోటోలూ కలిపి సినిమా పత్రికల్లో తన ఉద్దేశంతోపాటు ప్రకటిస్తుందట. అల్లరి కైనా అంతు వుండాలి. పోనీ అది అన్న మాటే బాగుంది. నన్ను పెద్ద అత్తగార్ని చేసేసింది. అవును అది అన్న మాటే బాగుంది. ఒక్కసారి నాకు నలభైయేళ్లు వచ్చేస్తే బ్రతికి పోతాను" అనుకొన్నది సావిత్రి అప్రయత్నంగా చిరునవ్వు నవ్వుతూ ఊడిపోయిన చుట్టముడి మళ్ళీ ముడి వేసుకొంటూ. ★

# మరో గిరీశం

(17 వ పేజీ తరువాయి)

దాగుతుందనుకోకు! నాన్నకు కూడా తెలిసి పోయింది.

వే: నిజంగా నే?

వి: ఎస్సే! అబద్ధంగా! (సీరియస్‌గా). నువ్వు పసువ్వు! నీలో మానవత్వం ఏ కోశానా లేదు. నీ ముఖం చూస్తే పంచ మహాపాతకాలూ అమాంతం చుట్టుకుంటాయి.

క: ఇదంతా నిజమేనా, బావా! (కామశాస్త్రి శర వేగంతో ప్రవేశిస్తారు. ఆయన చేతిలో కొన్ని పుత్తరాలూ, ఫ్రేం కట్టబడిన ఒక ఫోటో వుంటవి.)

కా: బావా లేదు! గీవా లేదు! ఏమాయ్ దొరా! త్వరగా అవతలకు నడూ!

వే: అసలేమైంది మామయ్యా!

కా: ముందు అవతలకు నడిచి ఆ తర్వాత మాట్లాడు! నీ డేడో తెలుసా? రిటైర్డ్ డిప్యూటీ కామశాస్త్రి. నా కళ్ళముందు పుట్టిన నువ్వే నన్ను మోసగించాలని చూశావు కాని, నేను నీలాంటి లక్షమంది చేత మూడు చెరువుల నీళ్లు తాగించాను.

వే: బాగానే వుంది? వాట్ ఈజ్ ది మేటర్?

కా: ఈ వైదికపు కొంపలో యింగ్లీషెందుకోయ్! ఆపు మిస్ మేరీ విన్సెంట్ కన్య వచ్చినప్పుడు మాట్లాడుదువు గానిలే! ఇదిగో! నువ్వూ ఆ దొరసానీ కలిసి తీయించుకున్న ఫోటో! ఇదిగో మీ ప్రేమలేఖలు! క్లీక్! క్లీక్!

వి: ఎక్స్‌క్యూజ్ మీ, బారిస్టర్! నీ అనుమతి లేకుండా నీ పెట్టెలు సోదా చేసినందుకు క్షమించు. త్వరగా అవతలకు నడుస్తావ్ కదూ?

కా: ఊ! త్వరగా! నువ్వు మరీ చిన్నాడివి కావు! బారిస్టరువు! లేవో, మాపో ప్రాక్టీసు పెట్టి ఓ కోర్టో కీర్తి, మరో చేత్తో డబ్బూ సంపాదించవలసినవాడివి. అనవసరంగా నా ఇంట్లోకులకు శ్రమ కల్గించకు.

క: నడవయ్యా! అవతలకూ! ఏమిటి నాడేలా అలా చూస్తావేం? నువ్వొక్క డవే గిరీశాన్ని చంపి పుట్టినట్టున్నావ్! ఊ! గెటౌట్! గెటౌట్!

[వేణు నిష్క్రమిస్తుండగా, మిగిలిన ముగ్గురూ నవ్వుతూండగా, తెర.] ★

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras

# అడ్డుగోడలు

★

(10 వ పేజీ తరువాయి)

★

"అలా వున్నావేం కమలా?" ఉలిక్కిపడి ఇటు తిరిగింది. "నువ్వా! .... కూర్చో! .... అబ్బే! ఏంలేదు. ఎదురింటి శాంతకు నిన్న రాత్రి గుళ్ళో పెళ్ళైంది. స్నేహితులం కలిసి వెళ్ళి వచ్చాను. పాపం!....దాన్ని ముసలాడి కంటగట్టారు. ముడుతల తెరం దిగింది. కొంచెం డబ్బుందట—అంతే. వాళ్ళమ్మ విధవ—ఏ పూట కా పూటే—ఏం చేస్తాం మరి—ఆ అమ్మాయిని తల్చుకుంటే గుండె చెరువై పోతోంది.

కమల మాట్లాడలేదు. ఎవరికీ తెలియని శాంతమీద సానుభూతి వాక్యాలు వరిపించ లేదు. సంఘాన్ని నిందించలేదు. ఎందుకు? నువ్వూ—నేనూ సంఘంలో రిజిస్టర్డు మెంబర్లం కదూ? శాంతమీది సానుభూతికన్నా కమల హృదయంలో ప్రజ్వరిలుతున్న యజ్ఞమే ఆమె కన్నీటికి కారణం.

తన భవిష్యత్తు ఏమిటి? తన్నెవరు కొనుక్కొంటారు?

ఇవి .... అర్ధరాత్రి శీతకాలపు చలిలా కొరుక్కుతినే సమస్యలు. తన్ను విడుక్కుని ఆదర్శం ఎక్కడున్నించి వస్తుంది? ఆమె కలాంటి దశ పట్టదని తెలియలేదు. అలాంటి శక్తి తనలో లేదు. ముందు వెనుక జలమయం.

"డబ్బు లేనివాళ్ళ గతింతే—అదేనా నువ్వాలోచించేది?" కమల ప్రశ్న సూటిగా తగిలింది. ఎన్నో అర్థాలు అందులో ప్రతిధ్వనించాయి.

"అ....ఎందుకవుతుంది? వాళ్ళకు సాయం చేసే బంధువు లెవరూ లేరమ్మా!"

"ఉన్నా సాయం చేయలేరులే!"

"అత్తయ్య పిల్చింది గాబోలు!"

"ఊ .... అరగంటైంది." అని అక్కడ కాసేపు కూర్చుని కాలేజీకి వెళ్ళిపోయాడు.

(సశేషం)